## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 02 | సంచిక : 353 | శనివారం, మార్చి 16, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2




## బీఆర్ఎస్ కు భారీ షాక్..

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

**ఐదు గంటలుగా కవిత ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు**

**ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవితను అదుపులోకి తీసుకున్న ఈడీ**

**బీఆర్ఎస్ శ్రేణుల నిరసనలతో కవిత నివాసం వద్ద ఉద్రిక్తత**

బీఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ ఎమ్మెల్సీ కవితను ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో అదుపులోకి తీసుకున్నారు. దాదాపు ఐదు గంటలుగా కవిత ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆమె సెల్ ఫోన్లను కూడా ఈడీ అధికారులు సీజ్ చేశారు. ఆ తర్వాత గత పదేళ్లలో ఆర్థిక లావాదేవీలపై ఆమెను ప్రశ్నించారు. కవిత లీగల్ టీమ్ ఆమె నివాసం వద్దకు వచ్చినప్పటికీ... వారిని ఈడీ అధికారులు అనుమతించలేదు. ఈ క్రమంలో కవితకు అరెస్ట్ వారెంట్ ఇచ్చిన ఈడీ అధికారులు... ఆమెను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఈ అంశంపై కాసేపట్లో ఈడీ నుంచి అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో కవిత నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఒకవేళ కవితను అరెస్ట్ చేసి ఇంటి నుంచి బయటకు తీసుకొస్తే... ఆమెను నేరుగా ఢిల్లీకి తరలించే అవకాశం ఉంది.

# మల్కాజిగిరిలో మోదీ రోడ్‌షో

హైదరాబాద్: హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు. మల్కాజిగిరి రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. మల్కాజిగిరి, హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన రోడ్‌షోకి భారీ ఎత్తున అభిమానులు తరలివచ్చారు. ప్రధాని మోదీ రోడ్ షో మీర్జాలగూడ చౌరస్తా నుంచి ప్రారంభమైంది. సుమారు 1.3 కి.మీ. దూరంలో ఉన్న మల్కాజిగిరి చౌరస్తా వరకు రోడ్‌షో జరుగుతుంది. దారి పొడవునా సుమారు 60 స్వాగత వేదికలు ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల(నేడు, రేపు) నగర పర్యటన దృష్ట్యా భద్రతను కట్టుదిట్టం చేశారు. మోదీ విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్న నేపథ్యంలో దానిని కేంద్ర బలగాలు తమ ఆధీనంలోకి తీసుకు న్నాయి. ఎయిర్‌పోర్ట్ పరిసరాలను అణువణువూ జాగిలాలతో జల్లెడ పట్టాయి. నేడు మోదీ రోడ్ షో పూర్తిచేసుకుని తిరిగి రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. శనివారం ఉద యం 10.40 నుంచి 11.15 మధ్య రాజ్‌భవన్ నుంచి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు.



# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ కాన్వాయ్ నెంబర్ ప్లేట్ మార్పు

**టీఎస్ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను తొలగించిన సెక్యూరిటీ సిబ్బంది**

**టీజీ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను వాహనాలకు పెట్టిన సెక్యూరిటీ**

**ఈ రోజు నుంచి టీజీ పేరుతో వాహనాల రిజిస్ట్రేషన్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్‌లోని వాహనాల నెంబరు ప్లేట్లు మారాయి. టీఎస్ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను సెక్యూరిటీ సిబ్బంది తొలగించి టీజీ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను వాహనాలకు పెట్టారు. తెలంగాణలో ఈ రోజు నుంచి వాహనాల నెంబర్ ప్లేట్లను టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కాన్వాయ్‌లోని కార్ల వాహనాల నెంబర్ ప్లేట్లను మార్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, మనోభావాలకు భిన్నంగా టీఎస్ పేరుతో వాహనాల రిజిస్ట్రేషన్లు చేపట్టిందని కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు మొదలు సామాన్య ప్రజలు టీజీ పేరును ఉపయోగించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక టీఎస్ స్థానంలో టీజీని మార్చింది.





# సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ముద్రగడ

గుంటూరు : సీనియర్ నేత, మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం ఉదయం తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారాయన. ముద్రగడతో పాటు ఆయన తనయుడు గిరి కూడా వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా.. వైఎస్సార్‌సీపీలో చేరడం సంతోషంగా ఉందని, ఎన్నికల్లో జగన్ గెలుపు కోసం కృషి చేస్తానని ముద్రగడ తెలిపారు. గత కొంతకాలంగా ఆయన ఏ పార్టీలోకి వెళ్తారనే చర్చ ఏపీలో తీవ్రంగా నడిచింది. అయితే.. సీఎం జగన్ పాలనతోనే అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరుగుతుందని భావించిన ముద్రగడ చివరకు వైఎస్సార్‌సీపీ వైపే మొగ్గు చూపారు. ఈ చేరిక కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పి.వి.మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు (కాకినాడ జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు), ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బాండ్లు.. ఆ కేసులున్న కంపెనీలే దోనర్లు!



న్యూఢిల్లీ: ఎన్నికల కమిషన్(ఈసీ) వెల్లడించిన ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు అందిన విరాళాల వివరాల్లో ఆసక్తికర విషయాలు వెలుగు చూస్తున్నాయి. రాజకీయ పార్టీలకు అత్యధిక మొత్తం విరాళాలిచ్చిన టాప్ 30 కంపెనీల్లో 15 కంపెనీలకుపైగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ), సీబీఐ, ఇన్‌కమ్ ట్యాక్స్ (ఐటీ)వంటి సంస్థల దర్యాప్తు ఎదుర్కొన్నవే కావడం గమనార్హం. అయితే ఏజెన్సీల దర్యాప్తు ఒక్కో కంపెనీకి సంబంధించి ఒక్కో దశలో ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని కంపెనీలపై కేవలం కేసులు ఫైల్‌కాగా, మరికొన్ని కంపెనీలపై దాడులు జరిగాయి. ఇంకా కొన్ని కంపెనీల ఆస్తులను ఈడీ ఏకంగా జప్తు చేసేదాకా వెళ్లింది. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాలతో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)ఎన్నికల కమిషన్(ఈసీ)కి అందించిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఈసీ గురువారం బహిర్గతం చేసింది. ఈ విరాళాల్లో ఎక్కువ మొత్తం బీజేపీకి వెళ్లగా ఆ తర్వాతి స్థానాల్లో తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ తదితర పార్టీలున్నాయి. ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు వ్యక్తులు, కంపెనీలు విరాళాలందించడాన్ని రాజ్యాంగ విరుద్ధంగా పేర్కొంటూ సుప్రీంకోర్టు ఈ స్కీమ్‌ను ఇప్పటికే రద్దు చేసింది.



# వంద రోజుల డెడ్‌లైన్ అయిపోయింది.. గ్యారంటీల సంగతేమైంది?: బండి సంజయ్

తమ ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్.. మాట నిలుపుకోవడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ విమర్శించారు. వంద రోజుల డెడ్‌లైన్ పూర్తయ్యిందని.. మరి ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రజాహిత యాత్రలో భాగంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో పర్యటించిన బండి సంజయ్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన గడువు ఇవాల్టితో ముగిసిందని తెలిపారు. కానీ వాటిని అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. ఎన్నికల హామీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా మోసం చేసిందని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలను ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లోనే మహిళలకు ప్రతి నెల రూ.2500 ఇస్తామని మోసం చేశారని అన్నారు. రైతు భరోసా కింద రూ.15వేలు ఎందుకివ్వడం లేదని నిలదీశారు. రూ.4వేల పింఛన్ ఎందుకు అమలు చేయట్లేదని.. విద్యార్థులకు రూ.5లక్షల భరోసా కార్డు ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్‌ను అందరికీ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి.. అధికారంలోకి రాగానే ఎందుకు కోతలు పెట్టారని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో మీకు ఎందుకు ఓటేయ్యాలని కాంగ్రెస్ నేతలను నిలదీశారు.



## రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలి

బోనకల్, ఖమ్మం జిల్లా జనసముద్రం న్యూస్, మార్చ్ 15 :- నూతనంగా ఏర్పాటు చేసిన మూడవ రైల్వే లైన్ తనిఖీల్లో భాగంగా శుక్రవారం బోనకల్ రైల్వే స్టేషన్ ను సందర్శించిన సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ భర్తేష్ కుమార్ జైను ను బోనకల్ మండల అఖిలపక్ష నాయకులు కలసి పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది. మండల కేంద్రంలో రైల్వే ఫ్లైఓవర్ నిర్మించడం వలన ఇటు వైపు నివసిస్తున్న ప్రజలు ఖమ్మం బస్టాండ్ వైపుకు వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్లు వెళ్లవలసి వస్తుందని కావున తమకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారూ. బోనకల్ ప్రాంతం నుండి పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయం, తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం, వేదాద్రి ముత్యాల దేవస్థానాలు, నెమలి కృష్ణుడి దేవాలయం లకు దూర ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడి నుండి ప్రయాణం కొనసాగిస్తుంటారని, వ్యాపారస్తులు, వైద్య, వైద్యం నిమిత్తం హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన వారు శాతవాహన ఇంటర్సిటీ లాంటి ఎక్స్ప్రెస్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తమ స్టేషన్లో శాతవాహన ఇంటర్సిటీలను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు రావట్ల సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు గుగులోతు పంతు, కాంగ్రెస్ నాయకులు కోలా వెంకటేశ్వర్లు, పర్సనబోయిన వీరభద్రం, ఆర్యవైశ్య సంఘ నాయకులు పల్లబోతుల గోపి, రంగా జనార్దన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మునుగోడు లో ఘనంగా వేడుకలు

జన సముద్రం న్యూస్ మునుగోడు మార్చి 15జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల పరిధిలోని నామాపుర గ్రామం లో జనసేన జెండా ఎగరవేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. గట్టుప్పల్ మండలం జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ ఐతరాజు మహేష్ మాట్లాడుతూ ఓటు కోసం కులాన్ని,గెలుపు కోసం ప్రాంతాల్ని, అవసరం కోసం మతాల్ని వాడుకునే నాయకులు ఉన్న ఈ రోజుల్లో ఒక భారతీయుడై తను పుట్టిన తెలుగు నేల కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి శ్రీ కొణిదల పవన్ కల్యాణ్ గారు అని అన్నారు.జనసేన జెండా రేపటి తరానికి భరోసా, ఈ జెండా రైతన్నలకు చేయూత ,ఈ జెండా యువత ఆశయాలకు ఊపిరి, ఈ జెండా వెనుకబడిన వర్గాలకు అండ.కుల ,మత ,ప్రాంత, వర్గ భేధము లేకుండా అందరికి సమానంగా న్యాయం చేసేదే మన జనసేన జెండా. మన అందరికి కోసం స్థాపించిన జెండా ప్రజలు అందరికి అండ మన జనసేన జెండా అని మాట్లాడుతూజనసేన పార్టీ శ్రేణులకు, జనసైనికులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు,జనసేన నాయకులకు మరియు పవన్ కళ్యాణ్ గారి అభిమానులకు జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. తెలిపారు ఈ కార్యక్రమంలో మామిడాల మోజేష్, భీమనపల్లి పవన్, సురిగ




## ఎంపీటీసీలు స్పెషల్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా చైర్పర్సన్ గుజ్జదీపిక యుగంధర్ రావు

తుంగతుర్తి ప్రతినిధి మార్చి 15 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై దాని ఉద్దేశించి సూర్యాపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు మాట్లాడుతూ... స్పెషల్ ఆఫీసర్లు ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేసి రానున్న వేసవికాలం నీటి ఎద్దడి రాకుండా వివిధ గ్రామాలలో సమస్యలు రాకుండా చూడాలని ఎక్కడైనా మైనర్ రిపేర్లు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే జిల్లా పరిషత్ నుండి నిధులు కేటాయించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో... డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ఎంపీపీ గుండె గాని కవితా రాములు గౌడ్ తహసిల్దార్ యాదగిరి రెడ్డి ఎంపీడీవో టి శేషు కుమార్ వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు



## కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీపీ జల్లిపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట మండలం నారంవారిగుడెం కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో మండల ప్రజా పరిషత్ నిదుల నుండి మొత్తం 3 కల్వర్టులకు గాను 4 లక్షల రూపాయలను మంజూరు చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి అట్టి కల్వర్టు నిర్మాణ పనులను ఈ రోజు పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కల్వర్టు నిర్మాణ పనులను కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ పనులకు అడ్డు తగలడం జరిగిందని,అట్టి పనులను మరల మన నియోజక వర్గ శాసన సభ్యులు జారే.ఆదినారాయణ కు తెలపగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి అభివృద్ధికి అడ్డు తగిలితే ఎవరినైనా సహించేది లేదని తక్షణమే పనులను ప్రారంభించామని తెలియజేశారు అని ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు నియోజక వర్గ నాయకులు వగ్గెల. పూజ,మండల నాయకులు తాడేపల్లి.రవి,రఘురాం, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకోమటిపల్లి రోడ్డుకు మరమ్మతులు జరిగేనా

### "పాడై పోయిన రోడ్డు" "పాడి కౌశిక్ రెడ్డి" కి కనిపించడం లేదా ?






జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 15 మార్చి హుజురాబాద్ నియోజకవర్గం లో జమ్మికుంట కు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ కుగ్రామం చిన్నకోమటిపల్లి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది.ఇల్లందకుంట మండలం కు 2 కిలో మీటర్ల దూరంలో ఉంది.ప్రతిరోజు వ్యాపార నిమిత్తం, నిత్యావసర వస్తువుల కొనుగోలుకు చిన్నకోమటిపల్లి గ్రామస్తులు ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట కు నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారు.రాత్రి వేళలో అయితే ఈ రోడ్డు ప్రయాణం అంటేనే భయపడేటట్లుగా దాపురించింది.పూర్తిగా గుంతల మయం అయ్యింది. చిన్నకోమటిపల్లి పాలకులు మాజీ లు అయిపోయారు. అప్పుడు పాలకులు పట్టించుకోకపోయినా ఈ మధ్యనే ప్రభుత్వం "స్పెషల్ ఆఫీసర్" కు గ్రామ పాలన బాధ్యత అప్పగించిన విషయం విధితమే.గతంలో ఓట్ల కోసం హుజురాబాద్ నియోజకవర్గ ఎన్నికల బరిలో నిలిచిన "పాడి కౌశిక్ రెడ్డి" సెంటిమెంటుతో గెలిచి ఇప్పుడు ఈ చిన్నకోమటిపల్లి గ్రామానికి రావడానికి సంకోచిస్తున్నారు. పాడై పోయిన రోడ్డు పరిస్థితి ప్రస్తుత శాసనసభ్యులు "పాడి కౌశిక్ రెడ్డి" కి కనిపించడం లేదా? అంటూ మహిళలు, మేధావి వర్గాలు,మహిళా సంఘాలు కోరుతున్నాయి. ప్రస్తుత అధికార పార్టీ నేతలు జోక్యం చేసుకుంటేనే తమ బతుకులు తెల్లారుతాయని, అభివృద్ధి పనులు జరుగుతాయనే వినికిడి వినిపిస్తుంది.ఆర్ అండ్ బి శాఖ అధికారులు తక్షణమే స్పందించి చిన్నకోమటిపల్లి రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయాలని సామాజిక కార్యకర్తలు, మేధావి వర్గాలు, యువజన సంఘాలు, కోరుతున్నాయి.ప్రభుత్వాలు మారినప్పటికినీ హుజురాబాద్ నియోజకవర్గం లో ఇంకా నాణ్యమైన తారు రోడ్లు వేయకపోవడం, కనబడక పోవడం విడ్డూరంగా ఉందని మేధావి వర్గాలు, మహిళా సంఘాలు, యువజన విభాగం నాయకులు తమ అభిప్రాయాలను, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, నాయకులు, హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తక్షణమే గ్రామాన్ని సందర్శించి రోడ్డు బాగోగులు, గ్రామ అభివృద్ధి పనులపై స్పెషల్ ఆఫీసర్ తో ఆర్ అండ్ బి శాఖ అధికారులతో సమీక్ష చేసి తగు విధంగా చిన్నకోమటిపల్లి రోడ్డు మరమ్మతులు అయ్యేటట్లు చూడాలని గ్రామస్తులు, పలువురు కోరుతున్నారు.

## "శ్రీవారిని దర్శించుకున్న గోల్డ్ మాన్"



జనసంద్రం న్యూస్ హైదరాబాద్ మార్చ్ 15 హైదరాబాదు నగరానికి చెందిన గోల్డ్ మాన్ విజయ్ కుమార్ ఈరోజు శ్రీవారిని దర్శించుకుని తన ముక్కుని తీర్చుకున్నారు తన ఒంటిమీద 10 కిలోల బంగారంతో హల్చల్ చేశారు చాలా మంది ఆయనతో సెల్ఫీలు దిగటానికి పోటీపడ్డారు గోల్డ్ మాన్ విజయ్ కుమార్ గారు ఒక ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ ఉంటారు హైదరాబాదులో



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అభినందనలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జనసముద్రం న్యూస్.అశ్వారావుపేట మండలం అనంతరం గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ కార్యకర్తలకు అభినందనలు తెలియజేసినారు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమం ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నకేశవరావు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించేందుకు అహర్నిశలు కృషిచేసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించినందుకు పార్టీ కార్యకర్తలకు అభిమానులకు అభినందనలు తెలియజేసినారు రేపు అలాగే జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి సీటు ఇచ్చిన అశ్వారావుపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను అందరం కలిసి పార్టీ కోసం రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి పార్లమెంటు సభ్యులను గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, తుమ్మ రాంబాబు, జేష్ట సత్యనారాయణ. చౌదరి , ఎస్కే పాషా.ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్.బండారు మహేష్. తగరం రాజేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది వారితోపాటు అనంతరం కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



## మనపల్లెమస్తి ఆధ్వర్యంలో ఫోక్ డీజే సాంగ్ షూటింగ్

(జనసముద్రం న్యూస్ సైదాపూర్ మండలం)

మనపల్లెమస్తి ఆధ్వర్యంలో ఫోక్ డీజే సాంగ్ షూటింగ్ శుక్రవారం పూర్తి చేసినట్లు సింగర్,రైటర్ అనపురం రమేశ్ తెలిపారు.నటీనటులు జయకృష్ణ,మౌని యాదవ్ లు పాటలో మంచి స్టెప్పులు వేశారని,లిరిక్స్ సేకరణ రైటర్ గోవిందుల ఆగయ్య,అదనపు లిరిక్స్ అనపురం రమేశ్,చెంద్రకల పాడగా మ్యూజిక్ కిట్టు అందించారు. డీజే మిక్సింగ్ లింగా,డిఓపి అమర్ భరత్ అని తెలిపారు.సైడ్ డ్యాన్సర్లు గా రామ్,సంతోష్,ప్రవలిక,స్రవంతి లు చేశారని అనపురం రమేశ్ తెలిపారు.పాట అందరినీ ఆదరిస్తుందని,త్వరలో పాటని మనపల్లెమస్తీ యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేయనున్నట్లు అనపురం రమేశ్ తెలిపారు.



## ఆలయ పురోహితుడు శ్రీనివాస్ శర్మకు ఆర్థిక సహాయం

యాదాద్రి భువనగిరి జిల్లా.మార్చి15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పురోహితులు శ్రీ శ్రీనివాస్ శర్మ ఇటీవల ప్రమాదంలో కాలుకు గాయం కాగా ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్ 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అలాగే మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ శ్రీనివాస్ శర్మను పరామర్శించి 5000/- రూపాయల ఆర్థిక అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్లు రాందాస్,కోట్ల పెంటేష్ ఉన్నారు.



## ఉచిత గాలి కుంటూ టీకాల కార్యక్రమం

### డాక్టర్: కోడి శ్రావణి

జనసముద్రం న్యూస్ మునగాల మార్చి15

మునగాల మండలం పరిధిలోని రేపాల ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో శుక్రవారం ఆవులు,గేదెలకు ఉచిత గాలికుంట టీకాలు వేయడం జరిగిందని పశువైద్యాధికారి డాక్టర్ కోడి శ్రావణి తెలిపారు. ఉచితగాలికుంట్లు టీకాల కార్యక్రమం నేటి నుంచి వచ్చేనెల 14 తేదీ వరకు నెలరోజులపాటు ఉంటుందని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ షేక్ అబ్దుల్ లతీఫ్, గోపాలమిత్ర గొల్లపూడి శ్రీనివాస్ . రావు వీరారెడ్డి (చింటూ)తదితరులు పాల్గొన్నారు.



## వెంకటరమపురం గ్రామంలో తాగునీటి కోసం పైప్ లైన్ కు శంకుస్థాపన చేస్తున్న

### కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వరరావు

జనసముద్రం న్యూస్ మునగాల మార్చి 15మునగాల :మండల. పరిధిలోని వెంకటారామ పురం గ్రామంలో నీటి సమస్యను గుర్తించి త్రాగు నీరు కోసం లినీటిపారుదల %డ% పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు మరియు కోదాడ నియోజకవర్గ ఎం ఎల్ ఏ ఉత్తమ్ పద్మావతి రెడ్డి లి మంజూరు చేసిన పైప్ లైన్ శంకుస్థాపన చేయటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు కార్యదర్శి కీత రమేష్ హాజరై మాట్లాడుతూ మునగాల మండలంలో ప్రతి గ్రామంలో నీటి సమస్య లేకుండా చేయాలని వెంకట్రాంపురం గ్రామానికి బోరు పైప్ లైన్ కి మూడు లక్షలు మంజూరు చేయటం జరిగిందని తెలియజేశారు కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బిట్టు వెంకటేశ్వర్లు దొంగరి సత్యం కోడి నరసయ్య మైలాశెట్టి రాంబాబు సుధాకర్ మైలర్ శెట్టి కృష్ణ గోపతి ఆశయ బాబు వెంకటేశయ్య జెట్టి లక్ష్మయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలు పిల్లలు పౌష్టికాహారం పదార్థాలు పై అవగాహన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక మార్చి 15 (జనసముద్రం న్యూస్) తాళ్లగొమ్మూరు అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం సందర్భంగా పోషక పక్షం కార్యక్రమం అంగన్వాడి సెంటర్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ బూర్గంపాడు ప్రాజెక్టు అధికారి సిడిపిఓ ప్రమీల,రేవతి కోయగూడెం తాళ్ల గొమ్మూరు స్పెషల్ ఆఫీసర్ సలోమి, కార్యదర్శి మురళి , సూపర్వైజర్ సక్కుబాయి మరియు సఖి టీం రూప హాజరైనారు. గర్భిణీ స్త్రీలు పిల్లలు వారి పోషక ఆహార పదార్థాల గురించి తల్లులు పిల్లలు రక్తహీనత గురికాకుండా వారు పోషక ఆహార పదార్థాలు తీసుకోవాలని ఆకుకూరలు కూరగాయలు పాలు గుడ్లు ఇలాంటి పోషక పదార్థాలు ఉన్న ఆహారాలు తీసుకోవాలని తల్లులకు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు తెలియజేయడం జరిగింది.

# సేవతోనే ఆత్మ సంతృప్తి లభిస్తుంది

### సామాజిక్ జాగృతి ట్రస్ట్ ఫౌండర్ సరిత ఓజా





లక్షెట్టిపేట్ : సేవతోనే ఆత్మ సంతృప్తి లభిస్తుందని,మానవ సేవే మాధవ సేవ అని సామాజిక్ జాగృతి ట్రస్ట్ ఫౌండర్ సరిత ఓజా అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో 'సామాజిక్ జాగ్రతి ట్రస్ట్' ఆధ్వర్యంలో సుమారు 100 విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ సరిత ఓజా మాట్లాడుతూ.... సేవతోనే ఆత్మ సంతృప్తి లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరులకు వీలైనంత సహాయం చేస్తే ఈ ప్రపంచంలో చాలా వరకు బాధలను నివారించవచ్చున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు సేవ దృక్పథం ఉంటేనే జీవితంలో అద్భుతంగా రాణిస్తారని హితవు పలికారు. అంతేకాకుండా తమ సంస్థ కరోన విపత్తు కాలంలో అనేక మంది అన్నార్తులను ఆదుకోవడం,మందులు, దుస్తులు, నిత్యావసరాలు పంపిణీ చేయడం సామాజిక బాధ్యత పట్ల తమకు ఉన్నటువంటి సేవకు నిదర్శనమన్నారు. బీదలకు సహాయం చేస్తే అది ఏదో ఒక రూపంలో తిరిగి మీకే చేరుతుందని పలు ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ... విద్యార్థులకు సేవ గుణం పట్ల అవగాహన కల్పించడానికే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కళాశాలలో చదువుకుని సమాజానికి సేవ చేసినప్పుడే విద్యార్థి జీవితం సార్థకమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేస్తే తమకు తామే సహాయం చేసుకున్నట్లుగా భావించాలని సూచించారు. 67 వయస్సులో సామాజిక్ జాగృతి ట్రస్ట్ సెక్రటరీ దీపా జైన్ సేవల%శీ%దించడం నేటి యువతకు ఆదర్శమన్నారు. దీపా జైన్ అవయవ దాన అంగీకారం మన అందరికీ మేలుకొలుపు అని కొనియాడారు. అనంతరం ట్రస్ట్ ఫౌండర్ సరిత ఓజా, సెక్రటరీ దీపా జైన్, ఇతర సభ్యులను శాలువ, పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం వర్ధిల్లాలి

### రాజ్యాంగ హక్కుల్ని మహిళ హక్కుల్ని కాలరాస్తున్న బిజెపి,దాని మిత్రపక్షాలకు వ్యతిరేకంగా పోరాడుదాం






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మార్చి 15 (జనసముద్రం న్యూస్ ) ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా ఈరోజు భద్రాచలం పట్టణ కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి భద్రాచలం ఆర్డీవో గారికి వినతి పత్రం అందజేశారు.తదనంతరం ఏర్పాటు చేసిన సదస్సుకు పిఓడబ్ల్యు భద్రాచలం డివిజన్ ఉపాధ్యక్షురాలు రాపర్తి లక్ష్మి అధ్యక్షత వహించారు.ఈ సదస్సులో పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.నిర్మల పాల్గొని మాట్లాడారు.దేశంలో ఫాసిస్ట్ పాలన సాగుతుందని 2024 ఎన్నికల్లో బిజెపి గెలవాలని పావులు కదుపుతుందని,మహిళా రిజర్వేషన్ పేరుతో మహిళల ఓట్లను తన్నుకు పోవడానికి బిజెపి యోచిస్తుందని వారు ఆరోపించారు.దేశంలో మహిళల భద్రతను మహిళా రక్షణ చట్టాలను గాలికి వదిలేసి మహిళలను వంటింటి కుందేలుగా మార్చే చెదలు పట్టిన కాలం,చెల్లిన మనుధర్మ శాస్త్రాన్ని భారత రాజ్యాంగంగా మార్చేందుకు బిజెపి దాని అనుబంధ సంస్థ అయినా ఆర్ఎస్ఎస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని వారన్నారు.ఇందులో భాగంగానే రామాలయం నిర్మించి యావత్ దేశాన్ని హిందుత్వ బ్రాహ్మణీయ మత్తులో ముంచి కేంద్ర ప్రభుత్వం ఓట్ల రాజకీయం చేస్తోందని వారు మండిపడ్డారు.తదనంతరం పిఓడబ్ల్యూ భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, కార్యదర్శి సున్నం భూలక్ష్మి ఈ సదస్సులో పాల్గొని మాట్లాడారు.భద్రాచలం, పినపాక నియోజకవర్గాలలో ఇల్లు లేని మహిళలు ఎందరో ఉన్నారని, వారిలో కొందరు పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో కృష్ణ సాగర్ పంచాయతీ పరిధిలో సీతారామ కాల్వ పక్కన తాత్కాలిక గడ్డిగుడిసెలు వేసుకొని గ్రామానికి చింత లక్ష్మీ నగర్ అని నామకరణ చేసుకొని సంవత్సర కాలంగా నివసిస్తున్నారని వీరంతా కూడా గోదావరి ముంపు బాధితులు, ఇండ్లు లేని నిరుపేద ఆదివాసి, దళిత ఇతర పేద మహిళలలు. వీరి సమస్యల కోసం అనేకసార్లు ప్రభుత్వ అధికారులను, రెండు నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలను కలిసిన వీరి సమస్యలకు పరిష్కారం దొరకలేదని వారన్నారు.ఇప్పటికైనా వారికి తక్షణమే మంచినీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు.అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది.11/03/2024 మణుగూరు సభలో హామీ ఇచ్చినా ప్రకారం గృహ లక్ష్మి పతకం కింద భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలోని గోదావరి ముంపు బాధితులకు తక్షణమే పదివేల వరకు గృహాలను సురక్షిత ప్రాంతాలలో తక్షణం నిర్మించాలని. ఈ నిర్మాణాలకు గాను మనుగూరు, సారపాక అడ్డరోడ్డు దగ్గర రాంపురం ఎదురుగా కావలసినంత ప్రభుత్వ స్థలం ఉన్నదని. ప్రధాన రహదారి దగ్గర ఉండటం వలన పేదలు కూలీలు పనులు వెళ్ళుటకు సౌకర్యంగా కూడా ఉంటుందని.టౌన్షిప్ ద్వారా పదివేల కుటుంబాలకు సురక్షిత ప్రాంతాల్లో గృహవసతి కల్పించవచ్చని, స్థానిక వనరుల ద్వారా సృష్టించబడుతున్న ఆదాయాలను సక్రమంగా రాబట్టుకొని సద్వినియోగం చేసుకుంటే టౌన్షిప్ కు సరిపడా నిధులు సమకూరుతాయని వారు అన్నరు.ఈ డివిజన్ పరిధిలో ఇండ్లు లేని యువ నిరుపేద జంటలను గుర్తించి, వారికి స్థానికంగా ఇండ్లు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.తదనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బానోత్ ఊక్లా నాయక్ పాల్గొని మాట్లాడారు.ఉద్యమ నాయకులపై పోలీసులు అన్యాయంగా మోపిన కేసులను ఎత్తివేయాలని, ది.17/02/2024 న ఇల్లందు మండలం పూసపల్లి కుట్ర కేసును ఉపసంహరించుకోవాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే నాయకులపై అన్యాయంగా,అక్రమంగా మోపిన కేసులన్నింటిని ఎత్తివేయాలని,గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను నూతనంగా రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం చేయకూడదని ప్రజాపాలన ముసుగులో ఉద్యమకారులపై పాశావిక నిర్బంధం సరైన పద్ధతి కాదని పద్ధతి మార్చుకోకపోతే గత ప్రభుత్వం కు ప్రజలు ఎలాంటి బుద్ధి చెప్పారు అదే తీరు కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తుందని వారి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం, మణుగూరు సబ్ డివిజన్ నాయకులు పున్నం చందు, పి ఓ డబ్ల్యు డివిజన్ ఉపాధ్యక్షురాలు కురసం సుజాత, బండ్ల కమల నాయకులు మర్ల కృపా రాణి, సొడి అచ్చమ్మ, గలిగి నర్సమ్మ, కణితి వెంకటమ్మ, తెల్ల సుశీల, ఇల్లందుల రాజేశ్వరి, మోతుకురు అంజలీ, బిల్ల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక యస్.ఐ.తోట తిరుపతి" తీరు మారేనా



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 15 మార్చిహుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక తదితర పోలీస్ స్టేషన్ లపై కమీషనర్ ఆఫ్ పోలీస్ (సిపి) "అభిషేక్ మహాంతీ" ప్రత్యేక నిఘా పెట్టినట్లు సమాచారం.ఇటీవలనే వీణవంక యస్.ఐ.గా బాధ్యతలు స్వీకరించి రెండు రోజులు కానేలేదు అప్పుడే ఇంటెలిజెన్స్ పోలీస్ అధికారులు తనిఖీలు చేయడం పలు రకాలుగా చర్చనీయాంశంగా మారింది.ఇంటెలిజెన్స్ పోలీస్ అధికారులు యస్ ఐ తోట తిరుపతి మరియు సిబ్బందిని ప్రశ్నించినట్లు తెలిసింది.అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన ట్రాక్టర్ల కేసుల నమోదు వివరాలతో పాటు గా ఎక్కువ కాలంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు సేకరించారు.వీణవంక పోలీస్ స్టేషన్ లో ఇటీవల బెల్ట్ షాపు నిర్వాహకుడి నుండి దాదాపు వేల రూపాయలు తీసుకున్నాక మద్యం సీసాలు తీసుకు పోవడంతో పాటు కేసు కూడా నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి."తోట తిరుపతి" ఇంకా ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో విధులు నిర్వహిస్తూ, బానిసత్వం కనబరుస్తూ పోలీస్ శాఖ ను భ్రష్టు పట్టిస్తున్నారు.ఏం చూసి బెస్ట్ యస్. ఐ. అవార్డు ఇచ్చారో అని మేధావి వర్గాలు, మహిళా సంఘాలు, సామాజిక కార్యకర్తలు, అక్రమ కేసు బాధితులు చర్చించుకుంటున్నారు. గతంలో ఇల్లందకుంట మండలం పోలీస్ స్టేషన్ లో సామాన్యుల ఫిర్యాదులు, దరఖాస్తు పత్రాలు పట్టించుకోకుండా విధులు విస్మరించడం గమనార్హం.సామాన్య ప్రజల పై ఫిర్యాదు దారుల పై అసభ్యకరమైన పదజాలం వాడటం కూడా అంతా ఇంతా కాదు.యస్.ఐ. "తోట తిరుపతి" పని చేసే చోట (విధులు నిర్వహించే) పోలీస్ స్టేషన్ లో సార్, మేడం అనే పదాలు వినపడవు. కనబడవు.ఈ విషయంపై సిపి కరీంనగర్ "అభిషేక్ మహాంతీ" కి "పోలీస్ బాస్" తెలంగాణ డిజిపి "రవిగుప్త" వరకు వెళ్లింది.ఇన్ని ఆరోపణలు ఉన్న యస్. ఐ. "తోట తిరుపతి" తీరు మారేనా ?అన్నట్లుగా హుజురాబాద్ నియోజకవర్గం లో చర్చనీయాంశంగా మారింది.ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు బనాయిస్తూ పైశాచిక ఆనందం పొందడం విశేషం. "బానిసత్వం" వీడి వృత్తి నిబద్ధతతో పనిచేసే దిశగా అడుగులు వేయాలి.యస్.ఐ. "తోట తిరుపతి" తన తీరు, వైఖరి మార్చుకోని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని అక్రమ కేసులు, బాధితులు పోలీస్ ఉన్నత అధికారులకు, యస్.సి. యస్.టి. కమీషన్ కు, మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.యస్.హెచ్.ఓ. (స్టేషన్ హౌస్ ఆఫీసర్) లు వారి "సెల్ ఫోన్" నెంబర్ లు సామాన్య ప్రజలకు చేరువ గా ఉండే విధంగా కరీంనగర్ సి.పి అభిషేక్ మహాంతీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని బాధితులు, ఫిర్యాదు దారులు కోరారు.

# వల్లభాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు



ఎల్కతుర్తి మార్చి 15 జన సముద్రం (న్యూస్,)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వల్భపూర్ నందు ఓటు హక్కు వినియోగం మీద అవగాహన కల్పించటం గురించి ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత తల్లిదండ్రుల చేత మానవ హారం ఏర్పాటు చేసి తల్లి తండ్రుల సంకల్పం పత్రం, ఓటరు సంకల్ప పత్రం చదివి అవగాహన కల్పించటం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ " ప్రపంచం లో భారత దేశం అత్యధిక జనాభా కలిగిన ప్రజాస్వామిక దేశం అని, భారత ప్రజాస్వామ్య సౌధం ఓటు హక్కు అనే పునాది పై నిర్మాణం జరిగిందని, అటువంటి ఓటు హక్కు ను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా వినియోగించు కోవాలని సూచించారు. రాబోయే లోకసభ ఎన్నికలలో గ్రామ లోని ఓటర్లు అందరూ శత శాతం ఓటు ను వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రఘురాం, వాసంతి, రమేష్, వెంకట స్వామి, శ్రీనివాస్ రెడ్డి, సుహాసిని, శ్రీదేవి అనిత విద్యార్థులు తల్లి తండ్రులు పాల్గొన్నారు.



# ఎంపీ ఎలక్షన్స్ సమయంలో బిఆర్ఎస్ కు బిగ్ షాక్

"జనసంద్రం న్యూస్ హైదరాబాద్ విలేఖరి డాక్టర్ విజయకుమార్ పిడుగు మార్చ్ 15 ఈరోజు ఢిల్లీ నుంచి వచ్చినటువంటి ఈడి అధికారులు బి ఆర్ ఎస్ నేత కల్వకుంట్ల కవిత ఇంట్లో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు సచ్ వారింటితో వచ్చిన పదిమంది అధికారులు కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత గారిని ఈరోజు అరెస్టు చేయడం జరిగింది



# నిత్య అన్నదాన సత్రానికి 25 క్వింటాళ్ల బియ్యం వితరణ

### ప్రతి ఏటా ఇస్తున్న ఐ టి సి పి ఎస్ పి డి యాజమాన్యం

### ఐటీసీ యాజమాన్యానికి

### కృతజ్ఞతలు తెలిపిన దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి

పాల్గొన్న ఐ టి సి యాజమాన్యం యూనిట్ ప్రతినిధి చంగల్ రావు,ప్రముఖ ఐ టి సి కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మార్చి 15 (జనసముద్రం న్యూస్ ) భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి ఐ టి సి పి ఎస్ పి డి యాజమాన్యం 25 క్వింటాళ్ల బియ్యాన్ని వితరణగా అందజేశారు. వచ్చేనెల ఏప్రిల్ 17 తారీకు శ్రీరామనవమి, 18 వ తారీకు పట్టాభిషేకాన్ని పురస్కరించుకొని బియ్యాన్ని వితరణగా అందజేసినట్లు ఐ టి సి పి ఎస్ పి డి యూనిట్ బాధ్యులు చంగల్ రావు తెలిపారు. దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఐటీసీ యాజమాన్యం ప్రతి సంవత్సరం దేవస్థానానికి బియ్యాన్ని అందజేస్తున్నట్లు, అదేవిధంగా దేవస్థానానికి పలు విధాలుగా ఐటీసీ యాజమాన్యం సహాయ సహకారాలు అందజేస్తున్నందుకు వారికి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఐటిసి ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, దేవస్థానం ఏఈఓ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నీటి బోరును పునరుద్ధరించిన గ్రామ అధికారులు

దామరచర్ల మండలం.మార్చి 15.(జనసముద్రం న్యూస్):

దామరచర్ల మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడడంతో గ్రామ ప్రజలు కనీస అవసరాలకు నీరు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న తరుణంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శారద మరియు వెటర్నరీ డాక్టర్ ఇంచార్జ్ స్వప్న గ్రామంలోని పాత బోరును బోరు బండిని పిలిపించి బోరు బావిని శుభ్రపరిచి సిబ్బంది సహకారంతో మోటారును దింపి గ్రామ ప్రజలకు నీళ్లను సరఫరా చేశారు,ఇన్చార్జ్ అధికారి స్వప్న మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య ఎక్కడ ఉన్న తమకు తెలియపరిస్తే సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు,అనంతరం గ్రామ ప్రజలు యువకులు పలు పార్టీలకు చెందిన నాయకులు బోరు పునరుద్ధరించడంతో హర్షం వ్యక్తం చేశారు,ఇట్టి కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్ ధరావత్ రాము నాయక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# కారు, బైక్ ఢీ.. వ్యక్తి మృతి

జనసముద్రం న్యూస్ మార్చి 15(మునగాల మండల ప్రతినిధి తోకల సైదులు )

మునగాల మండలం ముకుందాపురం వద్ద జాతీయ రహదారి 65 పై బైకును కారు ఢీ కొట్టింది.ఈ ఘటన లో బైక్ నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు చిలుకూరు బేతవోలు చెందిన దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (55) పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలను తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# బాధ్యతగా ప్రతి ఒక్క వినియోగదారుడు తన హక్కును వినియోగించుకొని సేవలను పొందాలి:: అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 15.ప్రపంచ వినియోగదారుల దినోత్సవం -మార్చి 15 ,2024 సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ ఆద్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ ముఖ్య అతిథిగా పాల్గొని వినియోగదారుల కొరకు న్యాయపరమైన మరియు బాధ్యతయుతమైన కృత్రిమ మేధస్సు అంశం పైన, వినియోగదారుల పరిరక్షణ చట్టం వివరాలు, సేవలు,ఫిర్యాదులు,భాద్యతలకు సంబంధించిన కర పత్రాన్ని విడుదల చేసి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భాద్యతగా ప్రతి ఒక్క వినియోగదారుడు తన హక్కును వినియోగించుకుని సేవలను పొందాలని అన్నారు.2020 సంవత్సరం లో జిల్లాలో కలెక్టరేట్ లో వినియోగదారుల సమాచార కేంద్రం (ఈసీఐసీ ) ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం వినియోగదారుల కొరకు న్యాయపరమైన మరియు బాధ్యతయుతమైన కృత్రిమ మేధస్సు అంశాన్ని పొందుపరచడం జరిగిందని, వినియోగదారుల రక్షణ చట్టం. 2019, వినియోగదారుల హక్కులు, వినియోగదారుల బాధ్యతలు మరియు జిల్లా వినియోగదారుల ఫిర్యాదులు, పరిష్కారాలు మొదలగు అంశములు విపులంగా వివరించడం జరిగింది. వినియోగదారుల చైతన్యము కొరకు సురక్షితమైన, నాణ్యమైన సరకులు, సేవలు పొందే హక్కు ప్రతి ఒక్క వినియోగదారునికి ఉంటుందని, అందులో ఏదైనా పొరపాట్లు, నష్టం జరిగితే వాటికి సరైన న్యాయం పొందేందుకు ఫిర్యాదు చేసే హక్కు ఉంటుందని, దానికి వినియోగదారుల చట్టం ఉందని ఈ చట్టం ద్వారా వినియోగదారుల సమస్య పరిష్కారం చేసి నష్ట పరిహారం ఇప్పించేందుకు వినియోగదారుల ఫోరమ్ పని చేస్తుందన్నారు. ప్రతి వినియోగదారుడు ఈ చట్టాన్ని ఉపయోగించుకుని అవగాహన పెంచుకొని తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు.ప్రతి ఒక్క వినియోగదారుడు బయట తను కొనుగోలు చేసే ప్రతి ఒక్క వస్తువు నాణ్యమైనదా అని ప్రశ్నించే విధానాన్ని కలిగి ఉండాలని, దీని ద్వారా ఏదైనా సమస్యకు పరిష్కారం పొందేందుకు ఈ యొక్క చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వినియోగదారులు వ్యక్తిగతంగా మోసాలకు గురి కావద్దని, నాణ్యమైన సరుకులకు పబ్లిసిటీ అవసరం ఉండదని, వినియోగదారులు గ్రహించి ఖచ్చితంగా సరుకులను కొనుగోలు చేసినపుడు వాటికి సంబంధించిన బిల్లులను తీసుకోవాలని, ప్రతి వస్తువుపై ఎక్స్పైరీ తేదీని గమనించాలని ప్రజలు ఇటువంటి విషయాలను అవగాహన కలిగి ఉండాలని ఈ విషయమై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ కృష్ణవేణి, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, హార్టికల్చర్ అధికారి మరియన్న, లీగల్ మెట్రాలజీ అధికారి విజయ్ కుమార్, డి సి ఐ సి ఇంచార్జి వి.సుధాకర్, ఛైర్మెన్ జాన్, జనరల్ సెక్రటరీ మైసా శ్రీనివాసులు,మహ-బాదు వినియోగదారుల సంక్షేమ సంఘాలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



## ఐసీడీసీ ఆధ్వర్యంలో పోసిణ పక్వాడ కార్యక్రమం

జనసముద్రం న్యూస్ దామెరా మార్చి 15నాంపల్లి మండల పరిధిలోని దామెర అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ పాక్వాడ కార్యక్రమం సూపర్వైజర్ వసంత ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. చిరుధాన్యాల గురించి వాటి నుండి వచ్చే పోషణ గురించి గర్భిణీ మహిళలకు యుక్త వయసు మహిళలకు బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యానికి నిత్యజీవితంలో వాడు కావాలన్నారు. ఐరన్ పోషకాలు ఎక్కువగా కలిగి ఉంటాయని బాలింతలకు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలో ముర్రుపాలు పట్టించాలని ఆరు నెలల వరకు తల్లి పాలు పట్టించాలన్నారు. అలాగే ఏడు నెలలకు బిడ్డకు బాలామృతం తినిపించాలని చిరుధాన్యాలలో సజ్జలు రాగులు జొన్నలు అరికాలు రోజువారి వంటలలో ఉపయోగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గర్భిణీలు బాలింతలు యువతులు తల్లులు సూపర్వైజర్ వసంత టీచర్లు భాగ్యమ్మ యాదమ్మ తదితరాయాలు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఇండ్ల స్థలాలు

### పోల్య నాయక్ తండ గ్రామపంచాయతీలో
### ఇళ్ల స్థలాల పరిశీలించిన చందంపేట తహసిల్దార్ శ్రీనివాసులు
### నల్లగొండ జిల్లా కలెక్టర్ మేడం
### దేవరకొండ ఆర్డిఓ గారి ఆదేశాల మేరకు పరిశీలన



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చిబీ15నల్లగొండ జిల్లా, చందంపేట మండలం, పోల్య నాయక్ తండ గ్రామపంచాయతీలో, నిరుపేద ప్రజలకు, ఇల్లు లేని వారికి, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉద్దేశంతో, ముదుధండ్ల గ్రామ శివారులో సర్వేనెంబర్ 168 లో 6 ఎకరాల భూమి కనుగోలు చేసినారు, ఇట్టి భూమి ఇళ్ల స్థలాలు గత ప్రభుత్వం నిరుపేదలకు ఇవ్వలేకపోయినారు, శాసనసభ్యుడు నెనవత్ బాలు నాయక్, జాలే నరసింహారెడ్డి, పోల్య నాయక్ తండా గ్రామ సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ నాయక్, ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉద్దేశం తో చందంపేట తాసిల్దార్ శ్రీనివాసులు వారికి పోల్య నాయక్ తండా ఇళ్ల స్థలాల గురించి వివరించడం జరిగింది, ఇట్టి విషయాలను ఈరోజు చందంపేట తాసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు సర్వేయర్ గారు వచ్చి, ముదుదండ్ల గ్రామ శివారులో సర్వే నంబర్ 168 గల భూమి పరిశీలించడం జరిగింది, చందంపేట తాసిల్దార్ మాట్లాడుతూ నలుగు, ఐదు రోజుల్లో ఇళ్ల స్థలాల భూమి ముదుదండ్ల గ్రామ శివారులో సర్వేనెంబర్ 168 ఆరు ఎకరాలు భూమి సర్వే చేసి, హద్దులు పాతి, ప్రభుత్వ ఆదినంలో తీసుకుంటాం అని, తర్వాత జిల్లా కలెక్టర్ గారికి ఈ విషయాలను సమర్పిస్తారని తదుపరి కార్యక్రమం జిల్లా కలెక్టర్ మేడం ఆదేశాల మేరకు ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అంజయ్య ఇస్లావత్ నిలియ నాయక్, ఇస్లావత్ గొర్య నాయక్, రామావత్ మల్య, రామావత్ మొత్య , రామావత్ కిషన్ బావోజి, రామావత్ శంకర్ ,రామావత్ రవీందర్, రామావత్ లక్ష్మ,ఇస్లావత్ శక్రు, ఇస్లావత్ గొర్య మూడవత్ అడవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలి:రెవెన్యూ అడిషనల్ కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి. 15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశానికి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ హాజరై మాట్లాడారు.వచ్చే మూడు సంవత్సరాలకు గాను హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటడానికి వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి,అధికారులు పద్మజారాణి,ఎంఎంఏ కృష్ణ పాల్గొన్నారు.



## బిజెపి కరీంనగర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి మాడుగుల ప్రవీణ్ సంతాప సభ

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మార్చ్ 15: భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి మాడుగుల ప్రవీణ్ సంతాప సభ గాంధీనగర్ లో నిర్వహించారు. పట్టణ అద్యక్షులు గంగిశెట్టి రాజు ఆద్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథి గా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి , హాజరై మాట్లాడుతూ ...ప్రవీణ్ లేని లోటు మాకు మా పార్టీకి ఎవరు తీర్చలేనిది ఒక మంచి మనసున్న నాయకున్ని కోల్పోయాం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు .ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని అతనికి చిత్ర పటానికి పూల మాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో బిజెపి ప్రజా ప్రతినిధులు పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సమీక్షించాలి.నిబంధనలను సవరించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 15 టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి. ఒక్కరినే నాలుగు పాఠశాలలకు చైర్మన్లుగా చేయడమేంటి బడి ఆవాస ప్రాంతానికి చెందని వారిని చైర్మన్లుగా చేయడం అసంబద్ధం. పాఠశాలల అభివృద్ధి, పర్యవేక్షణ, నిధుల వినియోగం వంటి పనుల కోసం గతంలో ఉన్న పాఠశాల యాజమాన్య కమిటీల స్థానంలో విద్యాశాఖ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల (ఎఎపిసి)ను రాత్రికి రాత్రే ఏర్పాటు చేసింది. గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు చైర్మన్ గా, ప్రధానోపాధ్యాయులు సభ్య కన్వీనర్ గా, స్వయం సహాయక సంఘ సభ్యులైన విద్యార్థుల తల్లులను సభ్యులుగా నియామకం చేస్తూ మార్గదర్శకాలు విడుదల చేశారు. 15 వ తేదీన ఒక్కరోజులోనే ఎట్టిపరిస్థితుల్లోనూ చైర్మన్, కన్వీనర్లు పేరు మీద సంయుక్త బ్యాంక్ ఖాతా తెరిచి ఆ వివరాలను విద్యాశాఖ అధికారులకు అందజేయాలని ఆదేశించారు ఈ నిబంధనలతో బడికి ఎంతమాత్రం సంబంధం లేని వారిని ఎఎపిసి చైర్మన్లుగా నియమించారు. చాలా చోట్ల వారి పిల్లలు ఎవరూ వారు చైర్మన్ గా ఎంపికైన బడిలో చదవడం లేదు. అంతేకాకుండా అసలు ఆ పాఠశాల ఆవాస ప్రాంతమైన తండా, గూడెం, గ్రామ నివాసితులు కూడా కాదు. పాఠశాలకు సుమారు 5 కిలోమీటర్ల దూరంలో వేరే తండా, గూడెం లో నివాసం ఉండే గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలిని పాఠశాల చైర్మన్ గా నియమించడం అసంబద్ధ నిర్ణయంగా టీపీటీఎఫ్ అభిప్రాయపడుతుంది. గ్రామీణ, ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో కొన్ని చోట్ల గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు ఒక్కరే ఒకటికి మించి గరిష్టంగా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లోని పాఠశాలలకు చైర్మన్ గా వ్యవహరించాల్సి వస్తుంది. ఈ నిర్ణయం పాఠశాల నిర్వహణా పరిశీలన, పర్యవేక్షణ, అభివృద్ధికి తోడ్పాటు, నిధుల వినియోగం, సమస్యలపై పని చేయడానికి ఎలా దోహదపడుతుందని టీపీటీఎఫ్ ప్రశ్నిస్తుంది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని నిబంధనలు సవరించి ప్రతీ పాఠశాల చైర్మన్ ఆ పాఠశాల విద్యార్థి తల్లిగా ఉండేలా చూడాలని లేదా కనీసం ఆ ఆవాస ప్రాంతంలో నివాసం ఉండే వారినే నియమించాలని, ఒకరికి ఒక పాఠశాల చైర్మన్ బాధ్యతలు మాత్రమే ఉండేలా నిబంధనలను సవరించాలని టీపీటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చుంచు శ్రీశైలం, పులిచింత విష్ణువర్ధన్ రెడ్డిలు డిమాండ్ చేశారు.



## ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సందర్శన యాత్ర

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చిబీ 15

దేవరకొండ డివిజన్ చందంపేట మండలం తెల్దార్ పల్లి గ్రామం బాపన్ మోట్ తండా(జగన్ తండా)లో సర్వే నిర్వహించి విద్యార్థుల సమస్యలు తెలుసుకుని అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు 12మంది వున్నారు. ఇక్కడ పనిచేయాల్సిన ప్రధానోపాధ్యాయులు జీతాలు వచ్చే రోజుల్లో వచ్చి సంతకాలు పెట్టుకోని పోయి, వాలెంటర్ ను పెట్టి స్కూల్ నడుపుతూన్నారు.ఈరోజు స్కూల్లో గిరిజన విద్యార్థులు పాఠాలు చెప్పే పంతులు ఎప్పుడూ వస్తారని దిక్కుతోచని పరిస్థితిలో తరగతి గదిలో కూర్చున్న విద్యార్థులు . పట్టించుకోని చందంపేట కాంప్లెక్స్ హెడ్మాస్టర్,గిరిజన విద్యార్థుల చదువులను తుంగలో తొక్కుతున్న పట్టించుకోని మండల విద్యాశాఖాధికారి .తక్షణమే జిల్లా విద్యాశాఖాధికారి డి ఇ ఓ, నల్లగొండ జిల్లా కలెక్టర్ స్పందించి మారుమూల వెనుక బడిన గిరిజన విద్యార్థుల చదువులను ముందు తీసుకోని పోవాలని ,బడికి రాకుండా ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటూ బడికి రాని బడిపంతులను సస్పెండ్ చేయాలని ,వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు.చందంపేట ఎం ఇ ఓ. ను సర్విస్ నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, ఖమ్మంపాటి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలకు గృహజ్యోతి పథకాన్ని వర్తింపజేయాలి . తపస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 15




మహబూబాబాద్ జిల్లాతొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్య నిర్వాహక వర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ వడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ 317 జీవో బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, స్థానికత ఆధారంగా చేసుకొని వారిని సొంత జిల్లాలకు వెళ్లే విధంగా చూడాలని, పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలను వెంటనే చెల్లించాలని, అదేవిధంగా పిఆర్సిని ప్రకటించాలని, ప్రతి పాఠశాలలో స్కావెంజర్ల ను నియమించాలని , ప్రతి పాఠశాలకుగృహ జ్యోతి పథకం వర్తింపజేయాలని,పాత బకాయిలను రద్దు చేయాలని,ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు గుడిబోయిన గోపికృష్ణ పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ముదుంబా తిరు వెంకటాచార్యులు, రాగి సోమ నర్సయ్య చారి,జిల్లా కార్యదర్శి పులిగుజ్జ యాకయ్య , జిల్లా మహిళా అధ్యక్షురాలు భోగ నవత తొర్రూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొజ్జ సురేందర్, ఆకోజు అరుణ్ కుమార్,కేసముద్రం మండల అధ్యక్షులు వోమా సంతోష్, ఇనుగుర్తి మండల అధ్యక్షులు సామల రమేష్, దంతాలపల్లి మండల అధ్యక్షులు తెమడ హరిబాబు, నర్సింహులపేట మండల అధ్యక్షులు అమరగొండ మహేందర్,చిన్నగూడూరు మండల అధ్యక్షులు కొలిశెట్టి నాగేశ్వర్, నెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి కొండ సుధాకర్,జిల్లా టెక్నికల్ వింగ్ కన్వీనర్ చెన్నోజు కళ్యాణ్, ఉపాధ్యాయులు గుజరాతి శివకుమార్, తాళ్లపల్లి రాజు మొదలగు వారు పాల్గొన్నారు.



## వైసీపీ పార్టీని వీడి టీడీపీ లోకి చేరిన 140 వడ్డెర కుటుంబాలు

జనసముద్రంన్యూస్, మార్చి15, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణంలోని వడ్డెర కులానికి చెందిన దాదాపు 140 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ లోకి చేరటం జరిగింది. వారికి మాచర్ల తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీను,మంజుల శ్రీను, ఉప్పుతోళ్ళనానిఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి,మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాజీ కౌన్సిలర్స్ మంజుల వెంకటేశ్వర్లు,బత్తుల రమణ,మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు బండారు కృష్ణవేణి, కొమెర అనంతరావు,పెరుమాళ్ళ పుల్లారావు, కొమర శివ,మంజుల అంజి మరియు తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడ్కో కాలనీలో కోటి 35 లక్షలతో జగనన్న మహిళా మార్ట్.... నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కొడాలి నాని

టిడ్కో కాలనీలో

విద్యుత్ త్రాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాం

మూడు కోట్లతో సోలార్ ప్లాంట్ ప్రాజెక్ట్

మంజూరైంది..... వారంలో పనులు మొదలవుతాయి

వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి....... మూడు రోజుల్లో ట్యాంకులో నీరు

ఎక్కిస్తాం..... 18 కోట్లతో మెయిన్ పైప్ లైన్లు ఏర్పాటు చేస్తున్నాం

టిడిపి నేతలు కోర్టులకు వెళ్లడంతోనే

టిడ్కో కాలనీ పురపాలక సంఘంలో విలీనం కాలేదు....

చిన్నపాటి సమస్యల పరిష్కారానికి శానిటేషన్

వర్కర్స్, ప్లంబర్స్, ఇంజనీరింగ్ అధికారుల నియామకం



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.15.గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరులోని టిడ్కో కాలనీలో కోటి 35లక్షల మెప్మా నిధులతో నిర్మించనున్న జగనన్న మహిళా మార్ట్ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించారు. కాలనీలోని రిజర్వ్ సైటులో మహిళా మార్ట్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి ఎమ్మెల్యే నాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ మహిళా మార్ట్ నిర్మాణం పూర్తయిన తర్వాత మెప్మా పర్యవేక్షణలో, డ్వాక్రా మహిళలకు అప్పగిస్తామన్నారు. భవనంలో ప్రజలకు అవసరమయ్యే వివిధ రకాల ఉత్పత్తులు హెూల్ సేల్, రిటైల్ గా అందుబాటులో ఉంటాయన్నారు.టిడ్కో కాలనీలో విద్యుత్, త్రాగునీటి సమస్యలు



ఉన్నాయన్నారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి మూడు కోట్లతో సోలార్ కరెంటు ప్రాజెక్ట్ మంజూరైందని, ఇప్పటికే టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని వారం రోజుల్లో పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే నాని తెలియజేశారు. వాటర్ ట్యాంకులో నిరు ఎక్కించే ప్రక్రియ మూడు రోజుల్లో మొదలవుతుందన్నారు. కాలనీలోని 9వందల కుటుంబాలకు నిరంతరం సురక్షిత త్రాగునీరు అందించేందుకు కాలనీ నుండి గుడివాడ హెడ్ వాటర్ వర్క్స్ వరకు 18 కోట్లతో పైప్లైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. కాలనీలో శానిటేషన్ సమస్య పరిష్కారానికి 30 మంది కార్మికుల నియామక ప్రక్రియ పూర్తయిందని రెండు మూడు రోజుల్లో వారు విధుల్లో చేరుతారని ఎమ్మెల్యే కొడాలి నాని తెలియచేశారు.ప్లాట్లలో చిన్న పాటి సమస్యల పరిష్కారానికి ఐదుగురు ప్లంబర్స్ ను కూడా ఏర్పాటు చేశామన్నారు.ప్రతి బ్లాక్ లో అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసుకుంటే, కమిటీల ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటారన్నారు. కాలనీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మూడు సచివాలయాలు, ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సీఎం జగన్ అనుమతి ఇచ్చారన్నారు.పక్కనే ఉన్న జగనన్న కాలనీలోని నాలుగు ఎకరాల భూమిలో పాఠశాల నిర్మిస్తామని ఎమ్మెల్యే కొడాలి నాని తెలియచేశారు. అలాగే కాలనీలోని రిజర్వు సైట్లో రెండు కోట్ల ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు.రూరల్ మండలంలో ఉన్న టిడ్కో కాలనీను గుడివాడ పురపాలక సంఘంలో విలీనం చేసేందుకు తాను ప్రయత్నించానని, టిడిపి నేతలు రావి వెంకటేశ్వరరావు, దింట్యాల రాంబాబు, ముల్లపూడి రమేష్ చౌదరి కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారని ఎమ్మెల్యే నాని తెలియచేశారు. పురపాలక సంఘంలో విలీనం కాకపోవడంతో, టిడ్కో సంస్థ పర్యవేక్షణలోనే కాలనీ ఉండటంతో సమస్యల పరిష్కారానికి కొద్దిపాటి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దె పుష్పరాణి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, వైయస్సార్సీపి నాయకులు పాలేటి చంటి, అల్లం రామ్మోహన్, మాదాసు వెంకటలక్ష్మి, వీరిశెట్టి నరసింహారావు, అడపా పండు, మచ్చా పద్మావతి, షేక్ బాజీ, అలీ బేగ్, గద్దె రామాంజనేయులు ( రాము ), గిరి బాబాయ్, క్రేన్ బాబి, మెప్మా మరియు టిడ్కో అధికారులు, స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

# అక్కడ అభ్యర్థి “ఆమే” నా....?

జనసముద్రం న్యూస్, కోయ్యాలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ ,మార్చి 15, ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం సీటుకు ఎనలేని డిమాండ్ వచ్చి పడింది. అందుకే పోలవరం సీటు కోసం మహిళా మణులు సైతం రేసులో తగ్గేదే లేదంటున్నారు. పార్టీలు పరంగా టిడిపి, జనసేన, బిజెపి, లు తమదైన వాదనలు వినిపిస్తున్నాయి. కూటమి అభ్యర్థిగా టికెట్ కోసం గట్టిగా పట్టుబడుతున్నారు త్యాగాలు చేయడం ఇక్కడ అభ్యర్థులే కాదు పార్టీ అధిష్టానాలు వంతు కూడా అన్నట్లుగా మారింది. అందుకే ఇప్పుడు పోలవరం రాజకీయం ఆసక్తి గా మారింది. వాస్తవానికి ఇక్కడ టిడిపి గుర్తు సైకిల్ సింబల్ బలమైనది గా ఉంది, ఒకప్పుడు పోలవరం టిడిపికి కంచుకోటగా ఉండేది, అందుకే టిడిపి టికెట్ రేసులో ఇక్కడ బోరగం.శ్రీనివాసులు, మొడియం.శ్రీనివాస్ , మొడియం.సూర్యచంద్రరావు, పేర్లు రేసులో నువ్వా నేనా అన్నట్లుగా ఉన్నాయి ఇప్పటికి వీరు ముగ్గురు కూడా టికెట్ తమదే అంటూ తమదే అంటున్నారు. ఇదేప్పుడు పోలవరంలో ఉత్కంఠం రేపుతుంది, చిత్రంగా ఇందులో ఇద్దరి పేర్లు చూస్తే అటు జనసేన లేక టిడిపి టికెట్ అయినా సరే అభ్యర్థి ఈయనే అంటూ ఆయా వర్గాల వారు ప్రచారం చేసుకుంటూ ఉన్నారు. ఇక్కడ వైసిపి తన అభ్యర్థి అంటూ లేడీ కాండేట్ తెల్లం రాజలక్ష్మి మహిళా కోటాలో బరిలోదింపింది. ఆమె ఇప్పటికే ప్రచారంలో నలువైపులా దూసుకు వెళ్తున్నారు, కాబట్టి ఇక్కడ విపక్షాలు కూడా మహిళ కోట కింద సీటును డిమాండ్ చేస్తున్నారు. టిడిపి నుండి ఉద్యోగస్తు రాలైన కొవ్వాసు.జగదీశ్వరి(ఎంఏ, ఇంగ్లీష్) రేసులో ముందు వరుసలో ఉన్నారు. జగదీశ్వరి, విజయ్ దంపతులు ఇప్పటికే టికెట్ కోసం అధిష్టానం పెద్దలు చుట్టూ చక్కర్లు కొట్టారు. హైదరాబాదు వెళ్లి ఇటువంటి టిడిపి అధినేత చంద్రబాబును కలిశారు, అంతకుముందు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో భేటీ అయ్యారు,అలాగే టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చం నాయుడుని కలిశారు, ఇక టిడిపి నేతలుఇమ్మణి.రాజేశ్వరి, టీడీ.జనార్ధన్, ప్రత్తిపాటి. పుల్లారావు, దేవినేని.ఉమ ను జగదీశ్వరి,విజయ్ దంపతులు ప్రత్యేకంగా కలిశారు. గత 50 రోజులుగా వీరు పోలవరాన్ని వదిలివేసి టిడిపి కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొంటూ ఉన్నారు. వైజాగ్, భీమిలి, పాయకరావుపేట, అరకు , శంఖారావం సభలలో ఈ దంపతులు పాల్గొంటూ అధిష్టానం పెద్దల దృష్టిలో పడ్డారు. అందుకే టికెట్ టిడిపిదే అయితే లేడీ కోటాలో అభ్యర్థి



కొవ్వాసు.జగదీశ్వరి అంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగుతుంది. జనసేన అభ్యర్థిగా చెర్రీ బాలరాజు , కణీతి.అశ్విని టికెట్ ఆశిస్తున్నారు. బిజెపి అభ్యర్థిగా బిజెపి మాజీ ఎమ్మెల్యే వంకా.శ్రీనివాసరావు కుమార్తె కాంచన మాల టికెట్ రేసులో ఉన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కానీ ఏలూరు జిల్లాలో సైతం ఫస్ట్ లిస్టులో ఏ ఒక్క చోట మహిళా అభ్యర్థికి కూటమి పక్షాలు అవకాశం కల్పించలేకపోవడం సర్వత్రిక చర్చ అంశం అవుతుంది. నిన్న టిడిపి అధినేత చంద్రబాబు రెండవ జాబితా విడుదల చేశారు, కానీ ఆ లిస్టులో కూడా పోలవరం టికెట్ ను ఇంకా ప్రకటించలేదు, మూడవ లిస్టులో అయినా ఈ జాబితాలో పోలవరం అభ్యర్థి ఎవరిని ప్రకటిస్తారు అని సర్వత్రా ఆసక్తి గా మారింది.

# గుడివాడ రూరల్ మండలంలో కొనసాగుతున్న టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము పర్యటనలు

## మోటూరులో బాబు ష్యూరిటీ

## భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన రాము



జన సముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చ్.15.గ్రామ పొలిమేరలో రాముకు ఘన స్వాగతం పలికిన టిడిపి జనసేన పార్టీల శ్రేణులు. శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇంటింటికి టీడీపీ కార్యక్రమం మొదలు పెట్టిన రాము.ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడుతూ,సమస్యలు అడిగి తెలుసుకున్న రాము.టీడీపీ జనసేన సూపర్ సిక్స్ మేనిఫెస్టో అంశాలను ప్రజానీకానికి వివరించిన రాము.మంగళ హారతులు ఇస్తు, పూల వర్షం కురిపిస్తూ వీధి వీధినా రాముకు ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు, ప్రజానీకం. సైకిల్ తొక్కుతూ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచిన రాము.రాముని తమ ఇళ్లకు ఆహ్వానించి ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్న వివిధ వర్గాల ప్రజానీకంతీన్మార్ డప్పు వాయిద్యాల మధ్య రాము వెంట ర్యాలీగా పాల్గొంటున్న టిడిపి -జనసేన పార్టీల శ్రేణులు. గ్రామంలోని భగీరథ మహర్షి, వంగవీటి మోహన రంగా,మాజీ ఎమ్మెల్సీ ఘంటా కృష్ణమూర్తి విగ్రహాలకు నివాళులర్పించిన రాము.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు,అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి,సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గోవాడ శివ, కర్రే వెంకటగిరి ,జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి నాయకులు చీకటి



శేషగిరిరావు ,చీకటి పుణ్యశ్రీ,గంటా బాలాజీ, కొప్పర్తి ఆదినారాయణ,గొర్రె సీతారామయ్య,గరికపాటి పెద్దబ్బులు ,పులవర్తి నవీన్,గంటా నాగరాజు, దుంపల రోహిణి కుమార్,కటారి ప్రసాదు,యార్లగడ్డ తేజ,ముత్యాల రంగబాబువంపుగల్ల చిన్న వెంకటేశ్వరరావుమైలమాల సోమేశ్వరరావుపులవర్తి అన్నామనిమోటూరు గ్రామ అంబేద్కర్ యూత్ గుడివాడ టిడిపి నాయకులుముల్లపూడి రమేష్ చౌదరి, పొలసి ఉమా ,పొట్లూరి వెంకటకృష్ణ,వసంతవాడ దుర్గారావు,మెరుగు మొజేష్,అందుగొళ్ళ యేసుపాదం,నిమ్మగడ్డ సత్యసాయి,అడుసుమిల్లి వెంకటరత్నం (బాబాయ్),బొప్పన శివప్రసాద్ ,అంగడాల శ్రీను , రేమల్లి రజినికాంత్ ,మెరుగుమాల బసవపూర్ణయ్య,అంగడల శ్రీనివాస రావు,సింగవరపు ప్రభాకర్, స్ నాగేశ్వరావు ,ఇమ్మానుయేలు ,సుంకర నాగభూషణం ,మరీదు రోహిణి కుమార్ ,షేక్ మీరా షరీఫ్ ,గుడివాడ జోన్స్ ,సమ్మెట బ్రహ్మాజీ ,గోపాలకృష్ణ ,ఆదిపండు ఆదినారాయణ ,సొంటి కోటయ్య,చల్లగుల్ల సుబ్రమణ్యం,గడ్డం ప్రకాష్ దాస్,జనసెన పార్టీ నాయకులు కొదమల గంగాధర్ ,సాయన రాజేష్,పాలంకి సారథి ,అడపా వినీత్ ,ఇంటూరి గజేంద్ర ,అర్జ మోనాలిసా ,కంచనపల్లి సీతారాం ,%వీ%. నరసయ్య ,ఇమ్మిశెట్టి భాను, బుల్ల కింగ్ ,శనక్కాయల జనార్ధన్,శనక్కాయల మల్లేశ్వరి,గంటా చైతన్య,కొప్పర్తి పాండురంగారావు,కొప్పర్తి మణికంఠ,గంట వంశీ ,గంట నాగరాజు ,గరికపాటి నాగ మల్లికార్జున్,%ఖ% విమల కుమారి,గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆదినారాయణ కాలనీలో జరిగిన శంఖారావం బాబు సూపర్ సిక్స్ పథకాల కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 15, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, కారంపూడి టౌన్. పట్టణంలోని 291బూత్ ఆదినారాయణ కాలనీ లో శంఖారావం - బాబు సూపర్ సిక్స్ పథకాలు కార్యక్రమం జరిగినది.మన ప్రియతమ నాయకులు తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ని మరియు ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని, అలాగే తెలుగుదేశం పార్టీ గెలిచిన తర్వాత వచ్చే పథకాలను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని ఏర్పాటు చేశారన్నారు

జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి. మార్చ్.15. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం విజయవాడ రూరల్ మండలంలోని నున్న గ్రామంలో కేకు కోసి జనసేన పార్టీ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలిసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు అని కొనియాడారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పవన్ కళ్యాణ్ టీడీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారని తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు కలిసికట్టుగా పని చేసి పవన్ కళ్యాణ్ గారి ఆశయాన్ని నెరవేరుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# షేక్ మహబూబ్ జాన్ మోకాలు ఆపరేషన్ కు... 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన “తెలుగుదేశం యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి”

## ఆపదలో ఉన్నవారికి “ఆపద్బాంధవుళ్ళ” ఆదుకుంటున్న “ముక్క సాయి వికాస్ రెడ్డి’

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మార్చి 15 జనసముద్రం న్యూస్



అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోఓబులవారిపల్లి మండలం ముక్క వారి పల్లి పంచాయతీ తురకపల్లి గ్రామంలో ఒంటరి మహిళ..షేక్ మహబూబ్ జాన్ మోకాలు ఆపరేషన్ కొరకు 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన ముక్కా ఫౌండేషన్ అధినేత రైల్వే కోడూరు టీడీపీ ఇన్ ఛార్జ్ ముక్కా రుపానంద రెడ్డి తనయుడు తెలుగుదేశం యువ నాయకుడు” ముక్క సాయివికాస్ రెడ్డి” . . ఈ విషయం తెలిసిన గ్రామస్తులు ఎంతో సంతోషముతో ఆనందముతో అతనికి స్వాగతం పలుకుతూ దీవించడం జరిగినది..ఈ కార్యక్రమంలో నారప రెడ్డి రాజారెడ్డి. బత్తిన వేణుగోపాల్ రెడ్డి. మా భాష. సమీర్ భాష.హుద్దు సహిబ్. ఖాదరవల్లి. అబ్దుల్ రజాక్. మస్తాన్. అహ్మదుల్లా. అబ్దుల్ సుహూర్. పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

జనసముద్రంన్యూస్, మార్చి 15, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.

అనారోగ్యముతో బాధపడి సొంత ఖర్చుతో వైద్యము చేయించుకున్న 22మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సియంఆర్ఎఫ్) క్రింద రు.14,37,000/- ల చెక్కులను ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామ్ లీలా మైదానంలో రైతు సంఘం చేపట్టిన మహా ధర్నా కి సంఘీభావం

జనసముద్రంన్యూస్, మార్చి 15, పల్నాడు జిల్లా, నర్సరావుపేట. ఢిల్లీ నగరంలో రైతు సంఘం చేపట్టిన రామలీల మైదానంలో మహా ధర్నాకి మద్దతుగా దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో సంఘీభావాన్ని తెలియజేస్తూ నరసరావుపేటలోని గాంధీ పార్క్ నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు ఏఐటీయూసీ, సిఐటియు మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మోడీ అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఆందోళన నిర్ణయించడం ఎంతో శుభపరిణామని వారన్నారు. మోడీ దేశ సంపద మొత్తాన్ని ఆదానీ, అంబానీలకు తాకట్టుపెట్టే విధానాన్ని నిరసిస్తూ రైతాంగానికి కనీస మద్దతు ధర ను ప్రకటించాలని, రైతు రుణమాఫీ చేయాలని, మోడీ హటావో దేశ్ కి బచావో అంటూ నినదీస్తూ నిరసన కార్యక్రమాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు కోట నాయక్, కెపిఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణ ,పిడిఎం నాయకులు రామారావు, పి కే ఎస్ నాయకులు కొండలు, రైతు సంఘం నాయకులు నాగేశ్వరావు, కొంద్రు ఆంజనేయులు , కె యన్ పిఎస్ నాయకులు చిన్న, ఉప్పలపాటి రంగయ్య, గౌస్, జక్రం ,వాగ్య నాయక్, సిఐటియు నాయకులు మల్లేశ్వరి ,ఎస్కే శిలారు ,డి.శివ కుమారి పాల్గొన్నారు.



## వైయస్ వివేకానంద రెడ్డి వర్ధంతి.. సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు “షర్మిలారెడ్డి” కడపకు రాక కడప విమానాశ్రయంలో షర్మిలా రెడ్డి కి ఘన స్వాగతం పలికిన “గోశాల దేవి”

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :-మార్చ్ 15 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గోశాల దేవి ఈ రోజున కడపలో విమానాశ్రయంలో ఆంధ్ర రాష్ట్ర నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు “షర్మిలారెడ్డిని” పుష్పగుక్షాలతో ఆహ్వానిస్తూ కలవడం జరిగినది.. షర్మిలా రెడ్డి ఈ రోజున తను చిన్నాన” వైఎస్ వివేకానంద రెడ్డి” వర్ధంతి సందర్భంగా ఆత్మీయ సమావేశానికి పాల్గొనడం జరిగినది.. ఈ సమావేశానికి విచ్చేసి “వైయస్ వివేకానంద రెడ్డి” కూతురు అయినటువంటి సునీత రెడ్డికి.. భరోసా ఇస్తూ ఆమికు ధైర్యాన్ని చెప్పడం జరిగినది.. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య, పుల్లంపేట మండల అధ్యక్షుడు సింగమల రమేష్, అధ్యక్షుడు సింగమాల రవి, మరియు గోశాల దేవి అభిమానులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు షర్మిల రెడ్డి ని కలవడం జరిగినది...



## జీవీఎంసీ కమీషనర్ కు వినతి పత్రం అందజేసిన గంకల కవిత అప్పారావు

### ఎలక్ట్రికల్ రింగ్ పోల్స్,సిసి కెమెరాలు, మెయిన్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని వినతి అందజేత

### వార్డు అభివృద్ధికి సహకరిస్తున్న జీవీఎంసీ కమీషనర్ కు అభినందనలు తెలిపిన గంకల కవిత అప్పారావు

జనసముద్రం న్యూస్, కప్పరాడ, కంచర పాలెం,విశాఖపట్నం,మార్చ్15,జీవీఎంసీ కమీషనర్ సాయి కాంత్ వర్మను 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు గురువారం నాడు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వార్డులో గల పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా 48వ వార్డు అభివృద్ధికి సహకారం అందిస్తున్న జీవీఎంసీ కమీషనర్ సాయి కాంత్ వర్మకు 48వ వార్డు తరుపున గంకల కవిత అప్పారావు అభినందనలు తెలిపారు.48వ వార్డు కొండవాలు ప్రాంతం కావడంతో అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు,అనేక రకాల అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉండడం,ప్రజా సమస్యలు ఎక్కువగా ఉండడం,మౌళిక సదుపాయాలు కల్పించడంలో అనేక ఇబ్బందులు ఉన్నాయని వార్డులో గల ఇందిరా నగర్ -3 ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం అవ్వడం జరిగిందని, ఆ ప్రాంతంలో 250అడుగుల పొడవు,8అడుగులు వెడల్పు కలిగినటువంటి డ్రైనేజీ నిర్మాణం చేసి ప్రజలకు ఉపశమనం కల్గించాలని వార్డు మొత్తం కొండ వాలు ప్రాంతం కావడం,రోజు రోజుకి పెరుగుతున్న జనాభా దృష్ట్యా,చీకటి నెలకొన్న ప్రాంతాలలో దొంగతనాలు,అ సాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు వార్డులో అన్ని గ్రామాలకు కలిపి సుమారు 20 రింగ్ పోల్స్ అవసరం ఉందని,అదే విధంగా దొంగతనాలు,అ సాంఘీక కార్యకలాపాలు జరగకుండా సుమారు 20 సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలనీ వినతి అందజేశారు.ఈ విషయంపై జీవీఎంసీ కమీషనర్ సానుకూలంగా స్పందించరాని అన్నారు.ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్న జీవీఎంసీ కమీషనర్ సాయి కాంత్ వర్మకు ఈ సందర్భంగా 48వ వార్డు ప్రజలు తరుపున అభినందనలు తెలిపారు.

# అధైర్య పడకండి నేనున్నా.రూ.48,500 ఆర్థిక సాయం

### రోగులకు అండగా నిలుస్తున్న “ఎమ్మెల్యే వాసుపల్లి”

### బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కుమారుడు సూర్య



జనసముద్రం న్యూస్,విశాఖ దక్షిణ నియోజకవర్గం,విశాఖపట్నం,మార్చ్15

అధైర్య పడకండి కష్టమంటే నేను ఉంటాను తోడుగా అంటూ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ ప్రజల రోగులకు భరోసా కల్పిస్తున్నారు. నిరంతర ప్రజా సేవలో భాగంగా శుక్రవారం 36, 31, 38, 39 వార్డులకు సంబంధించిన బాధితుల కుటుంబాలను ఎమ్మెల్యే కుమారుడు వాసుపల్లి సూర్య పరామర్శించారు. దీర్ఘకాలిక వ్యాధులతో మంచాన పడి బాధపడుతున్న పదిమంది రోగులకు ఒక్కొక్కరకి రూ.5000 అందజేశారు. 36వవార్డ్ లో పలు ప్రాంతాలు రంగిరెజు వీధి మాదిగ కులంకి చెందిన కిలాడీ కొండమ్మ (80), గుడారి గోతులు ముస్లిమ్ మతంకి చెందిన మిరజా మెహెది బేగహే (74), సునాపూవీధి కాపు కులంకి చెందిన చల్ల లక్ష్మి (60), సునపు వీధి ముస్లిం మతం కి చెందిన మొహమ్మద్ ఫాతిమున్నిసా బేగం (74), రంగిరెజు వీధి యాత కులం కి చెందిన సొరంపూడి దేముడు (63), చెంగలరావు పేట ముస్లిం మతంకి మిరజా కానిజ్ జహీర్ హర (68) లను ఓదార్చి ఏ అవసరం ఉన్న కాల్ చేస్తే వస్తానని రోగుల కుటుంబాలకి అండగా నిలిచారు. 31వవార్డ్ సింగిహొటల్ జంక్షన్ పల్లి కులం కి చెందిన అంగ సూర్య ప్రకాశరావు(54), 38వ వార్డ్ బుక్కా వీది వాడబలిజ కులం కి చెందిన గోవింద మోహన్ (46) 39వ వార్డ్ ఫ్రరీరోడ్ వాడబలిజకి చెందిన గణగళ్ళ నిత్విక (8) లను పరామర్శించి మెడికల్ ఖర్చులకు సాయం అందించారు. జలగాడుగుల ఆదిలక్ష్మి, కదిరి మహాలక్ష్మి లకు రూ. 3500 ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కార్పొరేటర్లు, వైసిపి అధ్యక్షులు, సీనియర్ జే సి ఎస్ క్లస్టర్ ఇన్చార్జులు, ఆలయ చైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ను గౌరవించుకుందాం ఫ్లెక్సీలను దూరంగా ఉంచుదాం



చిట్వేలి జనసముద్రం మార్చి 15 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గుంటి శ్రీరాములు ఇంటి దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత ప్రజల అందరివాడు జాతి యావత్తుకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్ నో గౌరవించుకోవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరి పైన ఉంది ఆయన రాజకీయ పార్టీలకు అతీతుడిగా చూడవలసిన అవసరం ఉంది కానీ కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ ప్రచార ఆర్భాటాల కోసం ఆయన విగ్రహం కనబడకుండా ఫ్లెక్సీలుఏర్పాటు చేయడం తీవ్రవిమర్శలకు తావిస్తుంది అంబేద్కర్ జయంతులను వర్ధింతులను ఆర్భాటంగా జరుపుకోవడం కాదు ఆయనకు రాజకీయ రంగును అంటగట్టినప్పుడు స్పందించవలసిన సంఘాలు నిమ్మకు నిరుతున్నట్లు ఉండడం విమర్శలకు తావిస్తుంది అంబేద్కర్ ఎందరికో ఆదర్శప్రాయుడు ఏ రాజకీయ పార్టీ నాయకులు గాని రాజకీయ పార్టీల కార్యకర్తలు కానీ ఆయనను రఘువరపరిచి నిర్ణయాలు తీసుకోకూడదు గౌరవించుకోవలసిన అవసరం ప్రతి రాజకీయ పార్టీ పైన ఉంది ఆయన విగ్రహానికి పూలమాలలు వేయడం వరకు ఉంటే మంచిది కానీ ఆయన కనపడకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం చాలా దారుణమని అంబేద్కర్ అభిమానులు సమాజ సేవకులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు వెంటనే ఆయన విగ్రహ విగ్రహం కనబడకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది ఆయన భారత దేశ జాతి ఆస్తి ఏ రాజకీయ పార్టీకి అనుకూలుడు కాదు కాబట్టి దయవుంచి ఆయన విగ్రహం దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా ఉండాలి అని చిట్వేలి మానవ హక్కుల సంఘం తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తుంది

# రూ.4 కోట్ల రూపాయల అంచనావ్యయం తో రైల్వే అండర్ బ్రిడ్జి వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం

### శేరిలింగంపల్లి పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రూ.4 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులను గౌరవ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మరియు జి హెచ్ ఎం సి అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి మార్చ్ 15 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 4 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించడం జరిగినది అని,పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. కల్వర్ట్ నిర్మాణము పై అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని , ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.అదేవిధంగా వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు, వాహన దారులకు ,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అని,ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చేపట్టడానికి గాను ,శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ మరియు బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ముంపు సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి లో అనేక రోడ్లు, లింక్ రోడ్లు, ఫ్లై ఓవర్ లు, అండర్ పాస్ లు నిర్మించి ప్రజలకు సుఖవంతమైన ట్రాఫిక్ రహిత సమాజాం కోసం కృషి చేశామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి (ఎస్ఇ) శంకర్ నాయక్ , ఈఈ కె వి ఎస్ రాజు, డిఈ దుర్గాప్రసాద్, ఏఈ సంతోష్ రెడ్డి, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందీప్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.



## సబ్ రిజిస్టర్ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ లో జరగక అవస్థలు

చిట్వేలి జనసముద్రం మార్చి 15 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయము లో పనిచేసే సిబ్బంది పనితీరు సరిగా లేకపోవడం వల్ల ప్రజల నుంచి విమర్శలు భారీ స్థాయిలో ఉన్నాయి కార్యాలయ సిబ్బంది దగ్గరికి వెళ్లి వివాహ ధ్రువీకరణ పత్రానికి సంబంధిత ఫీజు వివరాలు తెలియజేయాలని కోరగా మీరు వెళ్లి ఆన్లైన్ మాత్రమే చేసుకోండి ఫీజు విషయం మాకు తెలియదు అని చెప్పడం మీడియేటర్లకి సబ్ రిజిస్టర్ ఆఫీస్ సిబ్బందికి మధ్య ఉన్న సంబంధం ప్రస్ఫుటమవుతుంది కొంతమంది సబ్ రిజిస్టర్ ఆఫీసు పైన సబ్ రిజిస్టర్ పైన సిబ్బంది పైన మరో రకంగా ఒత్తిడి తీసుకువచ్చి వారి పనులు చక్కదిద్దుకోవడంలో ఆరితేరినారని ప్రత్యక్షంగా కార్యాలయానికి వెళ్తే సరైన సమాధానాలు ఆఫీస్ సిబ్బంది తెలియజేయడం లేదని ప్రజలు వాపోతున్నారు భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు కావడం లేదని సాంకేతిక సమస్యలు వల్ల ఇబ్బందులు పడుతున్నామని కార్యాలయ అధికారులు తెలియజేయడం జరుగుతున్నది సుదూర ప్రాంతాల నుంచి రిజిస్ట్రేషన్ ల కోసం సరేలేనికొచ్చిన ప్రజలకు ఇలాంటి సాంకేతిక సమస్యలు వారి పాలిట శాపంగా మారుతున్నాయి ఆఫీస్ పరిసరాలలో ఆదాయమే పరమావధిగా పెట్టుకుని కొంతమంది మీడియేటర్లో సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులతో సిబ్బందితో సంబంధాలు ఉంచుకుని ప్రత్యక్షంగా కార్యాలయానికి వెళ్ళిన వారికి ఎలాంటి సమాచారం సరిగా ఇవ్వక వారిని ఇబ్బంది పెడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు ఇక్కడ వచ్చినటువంటి స ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పనలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ప్రమాదంలో కొద్ది వరకు రికార్డులు కాలిపోయిన మాట వాస్తవమని ప్రజలు తెలియజేస్తున్నారు తమకు రికార్డులు ఇవ్వకపోవడంతో తమ రికార్డులకు ఏదైనా సరే సమస్య వచ్చినదా అని వారి భయాందోళన చెందుతున్నారు ప్రైవేటు వ్



## “ఆధార్ బోర్డు” ఏర్పాటు చేయాలి

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 15 మార్చి జమ్మికుంట మున్సిపల్ పరిధిలోగల ప్రధాన “పోస్ట్ ఆఫీస్” వద్ద ఆధార్ అప్డేట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు నిత్యం దరఖాస్తు సమర్పించడం కోసం వస్తున్నారు.కనీసం “ఆధార్ బోర్డు” ఏర్పాటు చేయడంలో అధికారి విఫలమయ్యారు.ఆధార్ కార్డు సవరణలో భాగంగా చిరునామాలు, పుట్టిన తేదీలు, పేర్లు , ఇంటి నెంబర్ లు,ప్రాంతీయ చిరునామాలు, పుట్టిన తేదీల తప్పిదాలు, సవరణలు, ఉమ్మడి ఏపీగా ఉన్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రంగా ఆధార్ మార్పిడి కోసం దరఖాస్తు చేయడానికి పడిగాపులు కాస్తున్నారు.పోస్ట్ ఆఫీస్ ఆవాస ప్రాంతంలో గల ఆధార్ అప్డేషన్ కోసం వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి దరఖాస్తు దారుల కు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నారు.ప్రధాన పోస్ట్ ఆఫీస్ ఆవాస ప్రాంతంలోని పరిసరాలు పూర్తిగా చెత్త చెదారం తో నిండి పోయింది. ప్రధాన పోస్ట్ ఆఫీస్ పరిశుభ్రంగా ఉండే విధంగా, వేసవి దృష్ట్యా చల్లని త్రాగునీరు, ఫ్యాన్స్, తగు విధంగా ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. అధికారులు ఏ మేరకు స్పందిస్తారోనని ఆధార్ కార్డు అప్డేషన్ దరఖాస్తుదారులు వాపోతున్నారు.